

పుల్లూరులో ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి





ఓటు వేస్తున్న కలెక్టర్ క్రాంతి, ఓటు వేసిన సాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్



ఎంఏఎల్‌డీ కళాశాలలో పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తన సోదరుడు అగస్త్యరెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ గజేందర్‌రెడ్డితో కలిసి గురువారం పుల్లూరులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు భార్య అనీలతో కలిసి ఓటువేశారు. అనంతరం అయిజ పట్టణంతోపాటు మండలంలోని ఉత్తనూర్‌లో పోలింగ్ సరళిని ఎమ్మెల్సీ చల్లా, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు వేర్వేరుగా పరిశీలించారు. పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ చల్లా, అయిజ, ఉత్తనూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడు పోలింగ్ సరళి, పోలింగ్ శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరూర్ మండలంలోని బూరెడ్డిపల్లిలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహనరెడ్డి ఓటేసి మల్దకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల సరళిని పరిశీలించారు.

- ఉండవెల్లి/ అయిజ, నవంబర్ 30



అయిజ : ఉత్తనూర్ పోలింగ్ కేంద్రంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు



అయిజ బాలుర పాఠశాలలో పోలింగ్ సరళి తెలుసుకునేందుకు వెళ్తున్న ఎమ్మెల్సీ చల్లా,



ఎంఏఎల్‌డీ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి బయటకు వస్తున్న కలెక్టర్ క్రాంతి



# పురిటి నొప్పులతో పోలింగ్ కేంద్రానికి..

- ఓటుహక్కును వినియోగించుకున్న నిండు శూలాలు..
- అనంతరం సాధారణ కాన్పులో తల్లీబిడ్డ క్షేమం
- పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన మాధవి

అయిజ, నవంబర్ 30 : ఓటుకు ఎంత విలువుందో ఓ గర్భిణి నిరూపించింది. పురిటి నొప్పులు వస్తున్నా ఓటు వేయాలనే ఉద్దేశంతో స్వగ్రామంలో ఓటేసి 108లో అయిజ పీహెచ్‌సీలో అడ్మిట్ అయ్యి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది మాధవి. వివరాలిలా..

అయిజ మండలం మేడికొండకు చెందిన మాధవి మధ్యాహ్నం ఓటేశాక కాన్పుకోసం అయిజకు వెళ్లాలనుకున్నారు. అదే సమయంలో పురిటి నొప్పులు మొదలవగా కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన పోలింగ్ కేంద్రానికి తరలించి ఓటు వేయించారు. అనంతరం 108లో పీహెచ్‌సీకి తరలించగా, డాక్టర్లు ఆమెకు సాధారణ కాన్పు చేశారు. కాగా తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో కుటుంబసభ్యులు, డాక్టర్లు సంతోషం వ్యక్తం చేశారు.





అలంపూర్ మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రానికి వృద్ధురాలిని తీసుకొస్తున్న యువకుడు

# అలంపూర్‌లో 71.16% పోలింగ్

- సాయంత్రం 5 గంటల వరకు నమోదైన ఓటింగ్ శాతం
- స్ట్రాంగ్ రూం చేరుకున్న ఈవీఎంలు

అలంపూర్, నవంబర్ 30 : గురువారం నియోజకవర్గంలో నిర్వహించిన సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు అలంపూర్ ఆర్వో, ఆర్డీవో చంద్రకళ తెలిపారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 290 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 49.9 శాతం, 3 గంటల వరకు 63.38శాతం, సాయంత్రం 5 గంటల వరకు 76.16శాతం ఓట్లు పోల్ అయినట్లు తెలిపారు. పోలింగ్ ముగిశాక ఈవీఎంలు అలంపూర్ చౌరస్తాలోని స్ట్రాంగ్ రూం చేరుకున్నాయి. అనంతరం అక్కడ నుంచి జిల్లా కేంద్రానికి తరలించనున్నట్లు ఆర్వో వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ సుబ్రమణ్యం, డీఏవో మదన్‌మోహన్‌గౌడ్, డీటీ వేణుగోపాల్‌రెడ్డి, తాసీల్దార్లు మంజుల, జోషి శ్రీనివాస శర్మ, వెంకట్‌రావు, వెంకటేశ్వర్లు, ధరనేష, మైక్రో అబ్జర్వర్లు, నోడల్ అధికారి అయ్యపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంబీహైస్కూల్ నుంచి ఈవీఎంలతో స్ట్రాంగ్‌రూంకు తరలుతున్న సిబ్బంది



అలంపూర్ చౌరస్తాలోని స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి

# ఈవీఎంలు క్రమపద్ధతిలో జత చేర్చాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి
- అలంపూర్‌లోని స్ట్రాంగ్ రూం పరిశీలన

అలంపూర్, నవంబర్ 30 : పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో క్రమ పద్ధతిలో జత చేర్చాలని కలెక్టర్ క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఉన్న రిటర్నింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఈవీఎంలను భద్రపరిచే పద్ధతి, స్ట్రాంగ్ రూంకు తరలించే విధానం తదితర అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. మాక్‌పోల్ సర్టిఫికెట్‌లో 50ఓట్లు ఏ అభ్యర్థికి ఎన్ని అన్నది స్పష్టంగా రాసి ఉంచాలన్నారు. ఎలక్షన్ బుక్‌లెట్ 17ఏ, 17బీ ప్రకారం రిజిస్టర్ పోలింగ్ ఆఫీసర్ డైరీ తప్పక రాయాలన్నారు. టేబుల్ ఇన్‌చార్జిలు తనిఖీ చేసి తీసుకోవాలన్నారు. పీవో ఇచ్చిన మెటీరియల్‌ను సరిచూసుకోవాలన్నారు. అన్ని ఈవీఎంలు భద్రంగా స్ట్రాంగ్ రూంకు తరలించాలని అధికారులను ఆదేశించారు.



ఎంఏఎల్‌డీ కల ఈవీఎంలకు సీల్ చేస్తున్న సిబ్బంది

# భక్తిశ్రద్ధలతో మైసిగండి మైసమ్మ ఉత్సవాలు

కడ్తాల్, నవంబర్ 30: ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మతల్లి జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం నాలుగోరోజు అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో స్నేహలత, ట్రస్ట్ చైర్మన్ శిరోలీపంతూనాయక్, ఆలయ నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, ఆలయ సిబ్బంది యాదగిరిస్వామి, బోడియానాయక్, కృష్ణ, రాములు, చంద్రయ్య, దేవేందర్, హర్షవర్ధన్, వెంకటేశ్, విజయ్, మహేశ్, శ్రీనివాస్, రామకృష్ణ, బీబీ చారి, భక్తులు పాల్గొన్నారు.